



# కరపత్రం

SINCE 2014

మంగళవారం అక్టోబర్ 29 2024 | సంపుటి :0 | సంచిక : 21 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4




## మంత్రి పొంగులేటికి సిఎం రేవంత్ శుభాకాంక్షలు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు.



## లాభాల్లో మార్కెట్ సూచీలు

### సానుకూల సంకేతాలతో కొనుగోళ్ల మద్దతు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో కొనసాగాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా గత కొన్ని రోజులుగా వరుస నష్టాలు చవిచూస్తున్న సూచీలు.. సోమవారం తిరిగి పుంజుకున్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో రాణిస్తున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్లు, నిఫ్టీ దాదాపు 300 పాయింట్ల మేర లాభపడడం గమనార్హం. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి సెన్సెక్స్ 909 పాయింట్ల లాభంతో 80,311.44 వద్ద కొనసాగుతోంది.

2లో

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు.

- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్యింది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు



# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి

2లో

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందుకు యత్నిస్తే ఊరుకోం: మంత్రి పొన్నం

### రాజకీయంగా ఎవరి మీదా కేసు పెట్టాలని ప్రభుత్వం చూడలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



హైదరాబాద్: రాజకీయంగా ఎవరి మీదా కేసు పెట్టాలని ప్రభుత్వం చూడలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జన్వాడ ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో అర్ధరాత్రి డీజే సౌండ్ పెట్టి చుట్టుపక్కల వాళ్లకు ఇబ్బంది కలిగించారని చెప్పారు. ప్రభుత్వానికి ఎవరి మీదా కక్ష సాధింపు చర్యలు లేవని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందు యత్నిస్తే ఊరుకోమని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## కేటీఆర్.. మీ బావమరిది కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారా?: ఎమ్మెల్యే యెన్నం

### మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి చట్టాలపై కనీస అవగాహన లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.



మిగతాది 2లో

## నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు



2లో

**అశింతి సృష్టించేందుకు కొందరు యత్న్: సిపి**

హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు,

## తెలంగాణ సచివాలయ సిబ్బందికి సీఎస్‌వో కీలక ఆదేశాలు



2లో

హైదరాబాద్: సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు.

## మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

- వారి వివరాలు వెంటనే ప్రకటించండి
- తప్పు చేసినా ఇంకా బుకాయింపా
- కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు



2లో

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి



- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 29 2024

## ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన



## సచివాలయముట్టడికి యత్నం పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు

రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్‌చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రోడడెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రోడడెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన



### డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.

కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

మొదటి పేజీ తరువాయి

మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని అన్నారు.చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహాజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

మొదటి పేజీ తరువాయి

పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు

చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు.

ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷–డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# కేటీఆర్.. మీ బావమరిది కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారా?: ఎమ్మెల్యే యెన్నం

మొదటి పేజీ తరువాయి

మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి చట్టాలపై కనీస అవగాహన లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బావమరిదిని కాపాడుకోవడం కోసం కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పార్టీల్లో 6.50 లీటర్ల కంటే ఎక్కువ మద్యం ఉంటే ఎక్సైజ్ పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్న నిబంధన ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

“111 జీవోని అతిక్రమిస్తూ రాజ్ పాకాల జన్వాడలో ఇల్లు ఎలా నిర్మించారు? పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌కు వారెంట్ ఎలా ఇస్తారో తెలియదా?

ఎక్సైజ్ శాఖ పోలీసులు తనిఖీ చేయడానికి ఎలాంటి వారెంటు అవసరం లేదు. రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. మీడియాలో కథనాలు మాత్రమే వచ్చాయని గుర్తించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి ప్రచారం చేయించినట్లు ప్రతిపక్ష నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీ ప్రభుత్వం గతంలో



చేసినట్లుగా ఫామ్‌హౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు ఇప్పుడు జరగలేదు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ చేయలేదు. జూబ్లీహిల్స్ హై లైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగింది.

గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే. డ్రగ్స్‌కు స్వర్గం అని చెప్పే సన్‌బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో జరిగిన పార్టీకి సంబధించి రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలి. రాజ్ పాకాల వెంటనే పోలీసులకు లొంగిపోయి వివరణ ఇవ్వాలి. తనకు రాజ్ పాకాలనే కొకైన్ ఇచ్చాడని విజయ్ మద్దూరి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు.. ఇది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం” అని అన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!!÷ాజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? ÷ాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి

సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# తెలంగాణ సచివాలయ సిబ్బందికి సీఎస్‌వో కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ సచివాలయ సిబ్బందికి సీఎస్‌వో కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

నిఫ్టీ సైతం 234.75 పాయింట్ల లాభంతో 24,415.55 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్‌లో ఐసీఐసీఐ బ్యాంక్‌తో పాటు మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. టెక్ మహీంద్రా, కోటక్ బ్యాంక్, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రం నష్టాల్లో కొనసాగుతున్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.7 లక్షల కోట్లు పెరిగి రూ.442.66 లక్షల కోట్లకు చేరింది. స్టాక్‌మార్కెట్ సూచీలు ఇటీవల వరుస నష్టాలు చవిచూశాయి. నిఫ్టీని పరిగణనలోకి తీసుకుంటే జీవనకాల గరిష్ఠాల నుంచి దాదాపు 8 శాతం మేర కుంగింది. ఇదే అవకాశంగా భావించి మదుపర్లు కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు జరపడం నేటి ర్యాలీకి కారణంగా అనలిస్టులు.

విశ్లేషిస్తున్నారు .ఆసియా మార్కెట్లు లాభాల్లో ప్రారంభమవడంతో దేశీయ మార్కెట్ సూచీలు అదే బాటలో పయనిస్తున్నాయి. జపాన్ నిక్కీ భారీ లాభాల్లో కొనసాగుతుండగా.. ఆస్ట్రేలియా, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లూ పాజిటివ్‌గా కదలాడుతున్నాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడమూ మరో కారణం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పటికీ.. చమురు, న్యూక్లియర్ వంటి వాటి జోలికిపోకపోవడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన కొంతమేర తగ్గింది. దీంతో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ సోమవారం 3 డాలర్ల మేర క్షీణించి 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇది మన మార్కెట్లకు పాజిటివ్ అంశంగా మారింది.

# తెలంగాణలో డిప్యూటీ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

హైదరాబాద్: తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.



## మాజీ సర్పంచ్ మృతి బాధాకరం



-గజ్వేల్ నియోజకవర్గ వంటేరు ప్రతాప్ రెడ్డి-

**గజ్వేల్ అక్టోబర్ ,28 కరపత్రం**
కొల్గురు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, తాజా మాజీ సర్పంచ్ మల్లం రాజు కర్ణాటకలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు, విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ వంటేరు ప్రతాప్ రెడ్డి సోమవారం మల్లం రాజు భౌతికకాయానికి పూలమల వేసి, నివాళులర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు .మల్లం రాజు పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతునితో కోరుకున్నారు,

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 కరపత్రం**
220 కె.వి షాపూర్ నగర్ , మల్కారం ఫీడర్ మెయింటెనెన్స్ కారణంగా దూలపల్లి విద్యుత్ సబ్స్టేషన్లో 11 కె.వి దొడ్లపల్లి ఫీడర్ పరిధిలో మంగళవారం నాడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని కొంపల్లి విద్యుత్ ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు కొంపల్లి సెక్షన్ పరిధిలోని దూలపల్లి విద్యుత్ సబ్స్టేషన్ 11 కెవి దొడ్లపల్లి ఫీడర్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 01:00 గంటల నుంచి 3:00 గంటల వరకు దూలపల్లి లోని సాయి హెూమ్స్, కుమ్మరి బస్తి, అంబేద్కర్ బస్తి, రామాలయం రోడ్, గ్రామపంచాయతీ రోడ్డు, కృష్ణానగర్, SC కాలనీ కనెక్షన్లకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కొంపల్లి విద్యుత్ ఏఈ కోరారు.....

## ప్రజావాణిలో 8 ఫిర్యాదులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 కరపత్రం**
కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 8 ఫిర్యాదులు అందాయి. వాటిలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కు వచ్చిన 5 ఫిర్యాదులు రాగా. వాటిలో ఇంజనీరింగ్ కు 2, ఆస్తి పన్ను , యు సి డి, విద్యుత్ విభాగానికి ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. గాజులరామారం సర్కిల్ కు వచ్చిన 3 ఫిర్యాదు లో టౌన్ ప్లానింగ్ కు 2, ఆస్తి పన్ను విభాగానికి ఒకటి వచ్చాయి. ఈ సందర్భంగా జంట సర్కిల్ ల డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహాలు మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ , విద్యుత్, ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.......

## తక్షణమే డీఏల నిర్ణయం పై పునః పరిశీలించి 3 డీఏ లు ప్రకటించాలి.

- టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు M.A.ఖాద్రీ విజ్ఞప్తి.

**కరీంనగర్ అక్టోబర్ 28 కరపత్రం**
ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలకు బకాయిలున్న ఐదు డీఏలకు ప్రభుత్వం ఒక డీఏ ప్రకటించడం సరికాదని తక్షణమే పునః పరిశీలించి 3 డీఏ లైనా ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు M.A.ఖాద్రీ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ 5 డీఏ లు పెండింగ్ లో ఉండగా కేబినెట్ ఒక డీఏ ప్రకటించడం పట్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారన్నారని



క్షేత్రస్థాయిలో సభ్యులు సంఘాలకు నిలదీస్తున్నారనన్నారు అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయిలు పడిన మూడు డీఏలను, పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామన్నారు., సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జీఓ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొని ఇపుడు దాటి వేస్తున్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలందరి 1.87 తో ఈ ప్రభుత్వం ఏర్పాటైన విషయం మరువద్దని గత ప్రభుత్వాల వైఖరి అవలంబించిద్దని విజ్ఞప్తి చేశారు.వినిమయ ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతున్నా నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ జాడ్యం ఎందుకని ప్రశ్నించారు.

# వక్ఫ్ ఆక్రమణ బస్సు సీట్లో కర్చీఫ్ వేసినంత ఈజీ !


**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
దేశంలో ఒకపక్క వక్ఫ్ బోర్డ్ రద్దు గురించి చర్చ నడుస్తుంటే,ఇంకో పక్క వక్ఫ్ బోర్డ్ భూముల కబ్జా యధేచ్ఛగా కొనసాగిస్తున్నది.భారతదేశ చట్టాలు, భారతదేశ కోర్టులకు వక్ఫ్ ను ప్రశ్నించే అధికారం లేదు.ప్రభుత్వ నిర్ణయాలను కూడా శాసించే కోర్టులు వక్ఫ్ బోర్డు నిర్ణయాలను,వక్ఫ్ తీర్పులను ప్రశ్నించే అధికారం కూడా లేదు.ఈ అధికారాన్ని 1995 సం.లో వక్ఫ్ బోర్డు కు కట్టబెట్టింది కాంగ్రెస్. పార్లమెంట్ లో చట్టం చేసి వక్ఫ్ బోర్డ్ కు కోర్టులకు ప్రత్యామ్నాయ సమాంతర అధికారం అప్పజెప్పిన పార్లమెంట్ మాత్రమే మళ్ళీ రద్దు చేసే అవకాశమున్నది.తమిళనాడు లోని తిరుచిరాపల్లి జిల్లాలోని కావేరి నదీ తీరంలో గల తిరుచెందూర్ అనే మొత్తం గ్రామాన్ని సింపుల్ గా ఒక్క నోటీసు ద్వారా తన ఆస్థిగా ప్రకటించింది వక్ఫ్ బోర్డు. విచిత్రమేమిటంటే 15 వందల సం. ల నాటి సుందరేశ్వర టెంపుల్ కూడా వక్ఫ్ ఆస్థి అంటూ క్లెయిమ్ చేసింది వక్ఫ్ బోర్డ్. ఎక్కడో సౌదీ అరేబియాలో అప్పుడే పుట్టిన ఇస్లాం మతం ఎప్పుడు భారతదేశానికి వచ్చింది? 15 వందల సం. ల క్రితం కట్టిన గుడిని వక్ఫ్ ఆస్థి గా ఎలా ప్రకటిస్తుంది? ఇలా దేశ వ్యాప్తంగా 10 లక్షల ఎకరాల భూమిని వక్ఫ్ తన భూములుగా ప్రకటించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నది. ఎక్కడో కాదు ఇప్పుడు మల్కాజిగిరి మండలంలోని మల్కాజిగిరిలో గల మౌలాలి చుట్టు పక్కల గల 750 ఎకరాల భూమి తనదంటూ వక్ఫ్ బోర్డ్ నోటీసులు జారీ చేసింది.

మౌలాలితో పాటు ఆర్ టి సి కాలని,శఫీనగర్,తిరులనగర్, భరత్ నగర్, ఎన్ బీ హెచ్ కాలని, ఈస్ట్ కాకతీయ నగర్, ఓల్డ్ సెఫిల్ గూడ, న్యూ విద్యానగర్, రాం బ్రహ్మ నగర్, శ్రీ కృష్ణ నగర్ మరియు సీతామనగర్ మొదలుకొని 750 ఎకరాల భూమి మాదంటూ వక్ఫ్ బోర్డు చాలా సింపుల్ గా తన ఆస్తులంటూ ప్రకటించింది. మొత్తం దాదాపు వంద సర్వే నంబర్లలోని ఈ మొత్తం భూమి ని రిజిస్టేషన్లు చెయ్యకూడదంటూ




వక్ఫ్ క్లెయిమ్ ఆధారంగా తెలంగాణ రిజిస్టేషన్ మరియు స్టాంపుల శాఖ కమీషనర్ కం ఐ జీ తేదీ:27 ఆగస్టు 2024 రోజున మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రిజిస్ట్రార్ కు లెటర్ ద్వారా తెలియజేసారు. ఇట్టి లెటర్ అనుసరించి స్థానిక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయములో ఇట్టి మొత్తం భూమిని ప్రోహిబిటెడ్ లిస్ట్ లో చేర్చారు. 750 ఎకరాలను 200 చ.గ.లతో విభజిస్తే దాదాపు 15 వేల ప్లాట్లు అవుతాయి. చిన్నా పెద్ద ప్లాట్లు 20 వేలు దాటుతాయి. ఇలా వేలాది కుటుంబాలతో ఆడుకునే అధికారం వక్ఫ్ కు ఎక్కడిదని జనం ఎదురుతిరుగుతున్నారు. ఈ మధ్య రమేష్ అనే వ్యక్తి తన స్థలం అమ్మకానికి కొరకై వెళ్తే మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రార్ శ్రీకాంత్ గారు చావు కబురు చల్లగా చెప్పారు. దశాబ్దాలుగా, కొందరు శతాబ్దాలుగా అనుభవిస్తున్న తమ స్థలాలు,ఇండ్లు వక్ఫ్ కు ఎలా చెందుతాయని ప్రశ్నిస్తున్నారు. తమ తో ఇంత క్రూరమైన జోకులు వేస్తున్న వక్ఫ్ సంగతి చూడాల్సిందేనని ప్రజలు తిరగబడుతున్నారు. ఇదిలా ఉంటే తమ భూములను సర్వే చేసి మాకు అప్పగించాలని వక్ఫ్ బోర్డు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గారికి ఉత్తరం వ్రాసింది. ఎంతటి ఆస్తి వివాదమైనా కోర్టులకు వెళ్లి పరిష్కరించుకునే అవకాశమున్న భారత చట్టాలు,భారత రాజ్యాంగం లోని హక్కులు మాకు ఎందుకు వర్తించవు అని అందరూ ప్రశ్నిస్తున్నారు.

కోర్టులు చట్టాలు కూడా ఏమీ చెయ్యలేని ఈ వైనం ఏమిటని స్థానిక కార్పొరేటర్ శ్రీమతి క్యానం రాజ్యలక్ష్మి కరపత్రం ప్రతినిధితో మాట్లాడుతూ, ఈ విషయమై మా పోరాటం మొదలయ్యింది ఈ వక్ఫ్ అంతు చూస్తామని అన్నారు. ఆమెతో పాటు సామాజిక ఉద్యమకారుడు డా.రావినూతల శశిధర్ గారు వందలాది స్థానికులు ఒక్కటిగా గొంతు విప్పుతున్నారు. వక్ఫ్ విష నాగు కాటు కు దేశం విల విల లాడుతున్నది. రాజ్యాంగ వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని బలమైన తిరుగుబాటు ప్రారంభమయ్యింది. హిందువులకు సనాతన రక్షా బోర్డ్, కృష్టియన్లకు క్రైస్తవ పాలనా బోర్డ్ ఏర్పాటు చేస్తే ఇక ఈ చచ్చు రాజ్యాంగం, బోడి కోర్టుల పని ఉండదని, సెక్యులర్ మేతావులు సచ్చిదానంద స్వరూపం లో సేద తీరొచ్చని జనం అనుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబోయే వక్ఫ్ ఆక్ట్ సవరణ బిల్లు పాస్ కావాల్సిందేనని ప్రజలంతా ముక్త కంఠంతో నినదిస్తున్నారు


9 SEP 2024
INWARD No.
Office of the Commissioner and Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad.
Memo No.G2/5276/2021
Dated:27.08.2024

Sub:-Registration and Stamps Department - TGWB - Records & Survey section - Communicating the (soft copy i.e CD) list of Waqf Institutions pertaining to Medchal-Malkajgiri District - Communicated for necessary action - Reg.

Ref:-Authorized Officer, Telangana Waqf Board, F.No.S-28/Govt/2020/Supp, Dated 06.08.2024.

***

Attention of the District Registrar, Medchal-Malkajgiri is invited to the references cited (Copy enclosed). The Authorized Officer, Telangana Waqf Board has forwarded list of Waqf Institutions pertaining to Medchal-Malkajgiri District and Erstwhile Ranga Reddy District as desired. The same are communicated herewith.

Accordingly, the District Registrar, Medchal-Malkajgiri is instructed to take further action for entering the same in Prohibited Properties list U/s 22-A of Registration Act, 1908 and report compliance.

Encl: As above. (Soft copy i.e CD)

## షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించడానికి ఏకగ్రీవంగా తీర్మానం



-ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి -

**గజ్వేల్ అక్టోబర్ 28, కరపత్రం**
గజ్వేల్ పట్టణంలోని వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అధ్యక్షతన నూతన పాలకవర్గం రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.,రైతులకు నాణ్యమైన సేవలు అందించడానికి పనిచేస్తుందని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, రైతుల తమ పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని అమ్మి గిట్టుబాటు ధరలు పొందాలని ఏఎం సి చైర్మన్ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, కొనుగోలు కేంద్రంలోని రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం సన్న వడ్లకు రూ. 500 రూపాయలు బోనస్ ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డిని వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ను, డైరెక్టర్లను మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి శాలువలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, ఏడిఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, సూపర్వైజర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయం ముఖద్వారానికి భూమి పూజలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ కరపత్రం (ప్రతినిధి):-**
రామంతాపూర్ ఇందిరానగర్ మార్కండేయ శివాలయం ముఖ ద్వారానికి డి మార్ట్ దగ్గర భూమి పూజ చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం ప్రతినిధులు అధ్యక్షులు చిక్క సత్యనారాయణ,రాం నర్సయ్య,కోశాధికారి గజం మురళి,చైర్మన్ జన్ను వెంకటయ్య,వైస్ చైర్మన్ వనంయాదగిరి,తౌఫిక్,రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,నామ్ రాజ్ రెడ్డి,గరిక సుధాకర్,పూస సత్యనారాయణ,సందీప్,భాస్కర్ ,సతీష్ గౌడ్,జిల్లు,సాయి యాదవ్,శోభ ,సంధ్య రాణి,అంబికా,శోభ,గాయిత్రి,నయీమ్,అరుణ్ సాయి,సభ్యులు గుర్రం రఘు,రాపోలు భిక్షమయ్య,వర్కలా స్వామి,వర్కలా పెంటయ్య,అలె రమేష్ గారు ,రాపోలు శేఖర్,చెన్న వీరేశం,కొండా కృష్ణమూర్తి,సకినాల కృష్ పాల్గొన్నారు.






## గజ్వేల్ సీఐ సైదాను కలిసిన ఆర్యవైశ్య నాయకులు



-ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం సీఐ సైదా

**గజ్వేల్ అక్టోబర్ 28, కరపత్రం**
ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల కమిటీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కమిటీ సభ్యులు సోమవారం గజ్వేల్ సిఐ సైదాను గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, సీనియర్ ఆర్యవైశ్యులు సిద్ధి బిక్షపతి , నంగునూరి సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య మారుమామల ఓంకార్, గోలి సంతోష్ ,రావికంటి చంద్రశేఖర్, అయితే అయిత సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ గజ్వేల్ ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమని నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ సభ్యులకు అభినందనలు తెలిపి సేవలను మరింత విస్తృతం చేసి పలువురికి ఆదర్శంగా నిలవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, ఉప్పల చంద్ర శేఖర్, మెట్ రాములు, నేతి గౌరీ శంకర్, గంగిశెట్టి వెంకటేశం, కొమురవెల్లి రమేష్, కొండపాక శ్రీనివాస్, కొమరవెల్లి సంపత్, సిరిపురం సత్యనారాయణ, సిద్ధిరాములు, తేరాల రాజు, కైలాస ప్రశాంత్, ఉమేష్,నరేష్,సంపత్, తదితరులు పాల్గొన్నారు

# దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించిన పవన్



కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్టయ్యారు. ఆయనతో పాటు విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా తనదైన స్టైల్‌లో రెస్పాండ్ అయ్యారు. బీజేపీ, డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేఖంగా ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేతకు పవన్, ప్రకాష్ ఎం చెప్పారంటే.. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అంటూ విజయ్ ఆదివారం తన పార్టీ తొలి మహానాడులో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే దేశ నలుమూలల నుండి సినీ, రాజకీయ ప్రముఖులు విజయ్‌కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా అభినందనలు తెలిపారు. పవన్ తన పోస్ట్‌లో " సిద్ధులు, సాధువులకు నిలయమైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయ్ కి నా హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు.

# రక్షణ-శాఖ అనుమతులతోనే 'అమరన్' చేశాం

శివ కార్తికేయన్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కించిన చిత్రం 'అమరన్' అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది మూవీ యూనిట్. తాజాగా దర్శకుడు రాజ్‌కుమార్ ఈ సినిమా షూటింగ్ విశేషాలను పంచుకున్నారు. కశ్మీర్‌లో చిత్రీకరణ చేయడం కష్టంగా అనిపించిందన్నారు. "అమరన్' యాక్షన్ సినిమా అనుకుంటున్నారు. కానీ, ఇది ఓ సైనికుడి జీవచరిత్ర. ఆయన కుటుంబంతో గడిపిన రోజులతో పాటు సైన్యంలో ఆయన ప్రయాణాన్ని చూపించాం. ఇందులో రాజకీయ భావజాలం ఉపయోగించలేదు. ఏ నటుడినీ దృష్టిలోపెట్టుకొని ఈ కథ రాయలేదు. స్క్రిప్ట్ పూర్తయిన తర్వాత ముకుంద్ కుటుంబాన్ని కలిశాను. వాళ్లు తమిళ హీరో అయితే బాగుంటుందన్నారు. దీంతో శివకార్తికేయన్‌ను ఎంపిక చేశాం. ఈ సినిమా కోసం ఆయన చాలా కష్టపడ్డారు. హీరోయిన్ పాత్ర కోసం నిబద్ధత కలిగిన నటి కావాలనుకున్నాం. సాయిపల్లవి నాకు చాలారోజుల నుంచి తెలుసు. ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేయగలదని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా భాగం కశ్మీర్‌లో జరిగింది. అక్కడ ఎప్పుడూ టెన్షన్ వాతావరణమే ఉంటుంది. కానీ అక్కడే చిత్రీకరణ చేయాలని భావించాను. రక్షణశాఖ



అనుమతులు తీసుకొని షూటింగ్ పూర్తిచేశాం. స్క్రిప్ట్ అధికారులకు చూపించి వాళ్లు ఓకే అని చెప్పిన తర్వాతే చిత్రీకరణ ప్రారంభించాం. భద్రత విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం" అని చెప్పారు.'అమరన్'లో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.."తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ చాలా ప్రత్యేకం. ఈసారి నేను, మా బృందం ప్రత్యేకమైన చిత్రంతో వస్తున్నాం. ఇదొక నిజమైన హీరో కథ. ఎంతో నిజాయతీగా తెరపైకి తీసుకొచ్చారు దర్శకుడు. సాయిపల్లవికి తగిన ఇందు పాత్ర ఈ సినిమాతో దొరికింది. జీవీ సంగీతం ఎంతో బలం" అన్నారు.




# దుల్కర్ అభిమానులు కాలరెగరేసుకునే చిత్రమిది

'లక్కీ భాస్కర్'తో దీపావళి బరిలో వినోదాలు పంచనున్నారు దుల్కర్ సల్మాన్. ఆయన కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ సినిమా ఈనెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు త్రివిక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడుతూ.. "సినిమా చూశా. చాలా బాగుంది. ఈ చిత్రం చూస్తున్నంత సేపూ భాస్కర్ లక్కీ అవ్వాలని కోరుకుంటాం. చివరికి తను అలాగే బయటకొస్తాడు. ఇందులో చిన్న చిన్న పాత్రల్ని కూడా వెంకీ అద్భుతంగా చూపించారు. ఆయా పాత్రలన్నీ మనలో ఒక భావోద్వేగాన్ని కలిగిస్తాయి. భారతీయ చిత్ర పరిశ్రమకు మలయాళ సినిమా ఓ కొత్త కోణాన్ని సృష్టించింది. అలాంటి చిత్రసీమలో నుంచి వచ్చిన కొత్త వేవ్‌లోని ఒకానొక మైలురాయి దుల్కర్ సల్మాన్. దీంట్లో తను అద్భుతంగా నటించాడు. ఒక బ్యాంకులోకి వెళ్లి.. క్లర్క్ జీవితంలోకి వెళ్లినంత తేలికగా మనల్ని కూడా చేయి పట్టుకుని ఆ ప్రపంచంలోకి తీసుకెళ్లిపోతాడు. ఈ సినిమా చూసి రాంకీకి అభిమానినైపోయా" అన్నారు. "ఈ మధ్య కాలంలో నేను చూసిన బెస్ట్ ట్రైలర్ 'లక్కీ భాస్కర్'. ఈ సినిమా కచ్చితంగా పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని నమ్ముతున్నా. దుల్కర్‌కు నేను పెద్ద అభిమానిని. ఇండస్ట్రీలోకి రాకముందు తన సినిమాల్ని డౌన్‌లోడ్ చేసుకుని చూస్తుండేవాణ్ని. సినిమాల్లోకి వచ్చాక తనతో కలిసి చెన్నైలో ఓ మల్టీస్టారర్ కథ విన్నా. ఆ తర్వాత మేమిద్దరం 'మహానటి', 'కల్కి 2898ఎ.డి' చిత్రాల్లో భాగమయ్యాం" అన్నారు హీరో విజయ్ దేవరకొండ. హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. "ఇదొక కొత్త జానర్ సినిమా. దీన్ని చూస్తున్నప్పుడు నిజ జీవిత సంఘటనలతో రాసుకున్న ఒక మధ్యతరగతి వ్యక్తి కథలా అనిపిస్తుంది. వెంకీ రాసుకున్న కథ.. ఇందులోని ప్రతి సీన్ చాలా పరిణతితో ఉంటుంది. ఈ చిత్రానికి మూడు భాషల్లో సొంతంగా డబ్బింగ్ చెప్పుకున్నా. దీంట్లో మీనాక్షి చేసిన సుమతి పాత్ర అందర్నీ ఆకట్టుకుంటుంది. అలాగే ఇందులో రాంకీ పోషించిన పాత్ర ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది" అన్నారు. "ఇప్పటి వరకు బ్యాంకింగ్ వ్యవస్థ మీద ఇలాంటి చిత్రమేదీ రాలేదు. డబ్బంటే ఇష్టమున్న ప్రతి ఒక్కరికీ ఈ సినిమా నచ్చుతుంది. దుల్కర్ అభిమానులు కాలరెగరేసుకునేలా ఉంటుంది" అన్నారు దర్శకుడు వెంకీ అట్లూరి. ఈ కార్యక్రమంలో మీనాక్షి చౌదరి, రాంకీ, ఆది, మానస, అనన్య, భార్గవి, రాజ్‌కుమార్ కసిరెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ సర్జరీ రూమర్స్‌పై స్పందించిన నయనతార..

తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను నటి నయనతార ఖండించారు. తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని తెలిపారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో సినిమాలతో అలరిస్తోన్న నయనతార తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై మాట్లాడారు.

"నా కనుబొమలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని వెచ్చిస్తాను. కనుబొమల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. మరోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార సరదాగా చెప్పారు.2003లో మలయాళం చిత్రంతో నయనతార ఇండస్ట్రీలోకి వచ్చారు. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ప్రస్తుతం ఆమె తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుస సినిమాలు చేస్తున్నారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన ఆమె.. ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.

# నేనూ తిరిగి పోరాడగలను!



కన్నీళ్లతో పోరాడేంత ధైర్యం తనలో ఉందని అంటోంది అగ్రతార సమంత. మరి ఆమె పోరాటం ఎవరి కోసమో తెలుసుకోవాలంటే 'సిటాడెల్:హనీ బన్నీ' చూడాల్సిందే. ఆమె, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్‌సిరీస్ ఇది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సిరీస్‌కు రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. విడుదల సమయం దగ్గర పడుతున్న వేళ ప్రచార కార్యక్రమాల్ని పరుగులు పెట్టిస్తోంది సిరీస్ బృందం. తాజాగా ఇందులోని తన పాత్రను పరిచయం చేస్తూ "ఏజెంట్ హనీని కలవండి" అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది సమంత. "నేనూ తిరిగి పోరాడగలను.. బతకగలను', 'నా కూతుర్ని వీటన్నింటికీ దూరంగా ఉంచడం నా బాధ్యత" లాంటి సంభాషణలతో సాగుతున్న ఈ వీడియోలో సమంత తన యాక్షన్ సన్నివేశాలతో అదరగొడుతుంది. కేకే మేనన్, సిమ్రన్ తదితరులు నటించిన ఈ సిరీస్ వచ్చే నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.